విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



బద్దివోలు వెంకన్నపాలెం రోడ్డుకు మోక్షం ఎప్పుడో?

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం బద్దివోలు వెంకన్నపాలెం రోడ్డు కు మోక్షం ఎప్పుడు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ రోడ్డు మార్గంలో ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తోందంటూ వాహన చోదకులు ఆరోపణలు చేస్తున్నారు .ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు పాదాచార్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వాపోతున్నారు. వర్షాల సమయాల్లో గుంతల్లో వర్షపునీరు నిలిచి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆరోపిస్తున్నారు .రోడ్డు పొడవునా గుంట మిట్ట గుంతల మయంగా మారిందంటూ విమర్శలు చేస్తున్నారు. నిత్యం భారీ వాహనాలు తిరిగి ఈ మార్గం గుండా గుంతలు ఏర్పడడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఐదు గ్రామాలకు వెళ్లే ఈ రోడ్డు అధ్వానంగా దర్శనమిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడంటూ విమర్శలు చేస్తున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల మండలం లో అక్కంపేట వీరంపల్లి అధ్వాన్నంగా వుండడంతో తాత్కాలికంగా మరమ్మతులు చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా బద్దివోలు రోడ్డును కూడా మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరు తున్నారు. బద్దివోలు రోడ్డు ప్రారంభం నుండి కట్టుపల్లి వరకు అడుగడుగున గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి బద్దివోలు రోడ్డు కు మోక్షం కలిగించాలని పలువురు కోరుతున్నారు.

పండుగల వేళ పరీక్షలు నిర్వహిస్తున్న యూనివర్సిటీ

- హిందూ పండుగలపై కక్ష సాధింపు చర్యలు
- యూనివర్సిటీ తీరుపై విద్యార్థి సంఘాలు మండిపాటు
- పండుగల తరువాత నిర్వహించాలంటున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర - కావలి : హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి. సంక్రాంతి పండుగ రోజు వచ్చే భోగి, తరువాత వచ్చే కనుమ లను హిందువులు అత్యంత వైభవంగా నిర్వహించుకుంటారు. దేశ విదేశాల్లో ఉన్న వారు కూడా తమ సొంత ఊళ్లకు వచ్చి, అందరితో కలసి పండుగ చేసుకొని వెళ్తుంటారు. కానీ విక్రమ సింహపురి యూనివర్సిటీ అధికారులకు ఇవేమి పట్టలేదు. యూనివర్సిటీ లో కొన్ని వింత పోకడలు కనిపిస్తున్నాయి. అక్కడ కొంతమంది హిందూ పండుగలపై కక్ష గట్టారు. దాని ఫలితమే పండుగల వేళ పరీక్షలు. ప్రస్తుతం డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జనవరి 9వ తేదీ నుండి యూనివర్సిటీ అధికారులు పరీక్షలు నిర్వహించ తలపెట్టి టైం టేబుల్ విడుదల చేశారు. కేవలం పండుగ మూడు రోజులు మాత్రం సెలవు దినాలు ప్రకటించి, మిగిలిన రోజుల్లో పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టారు. కేవలం 10 రోజుల్లో పూర్తయ్యే ఈ పరీక్షలను పండుగకు ముందు 5 పరీక్షలు, పండుగ తరువాత 5 పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎంతో మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణాలకు వచ్చి హాస్టల్స్ లో ఉంటూ చదువుకుంటున్నారు. ఇలాంటి వారు పండుగ ముందు ఊరు వెళ్లాలంటే కుదరని పరిస్థితి యూని వర్సిటీ వారు కల్పించారు. ఒకప్పుడు పండుగకు నాలుగు రోజులు ముందు నుండి సెలవులు ఇచ్చేవారు. ప్రస్తుతం 13వ తేదీ పరీక్ష పూర్తి చేసుకొని, అదే రోజు సాయంత్రం ఊర్లకు బయలు దేరాలి. 16వ తేదీ పండుగ పూర్తి చేసుకోకుండానే మరలా హాస్టల్స్ కు చేరుకోవాలి. పండుగ రోజుల్లో విద్యార్థులు చదువు మీద ద్యాస పెట్టలేక ఆ పరీక్షల్లో ఫెయిల్ అయ్యే పరిస్థితి ఉంటుంది. దీనిపై విద్యార్థి సంఘాలు యూనివర్సిటీ అధికారులను కలిసినా ప్రయోజనం లేకుండా పోయింది. యూనివర్సిటీ అధికారులు మొండిగా వ్యవహరించ కుండా పండుగ ముందు జరిపే పరీక్షలను పోస్ట్ పోన్ చెయ్యాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోవూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కోవూరు: మాజీ మంత్రి. కోవూరు ఎమ్మెల్యే, ప్రసన్న కుమార్ రెడ్డి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 వ కొత్త సంవత్సరం లో అడుగు పెడుతున్న నేపథ్యం లో ప్రజలు అందరూ, సంతోషం గా ఉండాలని వేడుకుంటున్నామన్నారు. వివిధ శాఖల అధికారు లకు, వైసీపీ నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు, వాలంటీర్స్‌కు సచివాలయం సిబ్బందికి ప్రజా ప్రతినిధులకు, అన్ని వర్గాల ప్రజలకు 2023కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి పేరు పేరున తెలిపారు.

మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి రూ.6,46, 221 ఆదాయం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని మాలకొండ పుణ్యక్షేత్రంలో కొలువుతీరి ఉన్న మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారికి భక్తుల ద్వారా 6,46, 221 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి. శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ.3850 కుంకు మార్చన ద్వారా 17880 రూపాయలు తలనీలాల ద్వారా రూ. 24500, వాహన పూజల ద్వారా రూ.1100, ప్రత్యేక దర్శనాలు ద్వారా రూ.1,30,900 స్థల పురాణం ద్వారా రూ.1260లు, గదుల అద్దెల ద్వారా రూ. 16,540లు ఆదాయం వచ్చింది. కవర్ల విక్రయం ద్వారా రూ. 3,900లు, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ.1,44,030లు, అన్నదానం విరాళాల ద్వారా రూ.2, 49,145లు, ఇతర ఆదాయం రూ.53,116 మొత్తం ఆదాయం రూ.6,46,221వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధి కారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

మేము చదివే రోజుల్లో మంచి నీళ్లు కూడా దొరకలేదు..

మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: : తాము చదువుకునే రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి లేకపోవడంతో మంచి నీళ్లు కూడా దొరకని పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడ్డామని, ఈ రోజుల్లో విద్యార్థులకు మినరల్ వాటర్ లభిస్తున్నాయని, పాఠశాలల రూపురేఖలు మారి పోయాయని, ఇంతలా విద్యా వ్యవస్థను సమూలంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం పొదలకూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్ ల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడేళ్లలో ఒక్క విద్యా వ్యవస్థకే సుమారు రూ 60 వేల కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి ఖర్చు చేశారని, మన రాష్ట్రంలో అమలు చేస్తున్న నాడు నేడు పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ప్రధానమంత్రి సూచించడం మన విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంస్కరణలకు నిదర్శనమన్నారు. పోటీ ప్రపంచం లో అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలనే లక్ష్యంతో ట్యాబ్ ల పంపిణీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోయినా విద్యార్థులు అన్ని సమయాల్లో ఉపయోగించుకునేలా బైజుస్ కంటెంట్‌తో ట్యాబ్‌ను రూపొందించినట్లు చెప్పారు. విద్యార్థులకు ఏం కావాలో ముందుగా తెలుసుకుని, ఆ మేరకు ఏ ఇబ్బంది లేకుండా అన్ని సమకూరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లినా మన విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన ఇంగ్లీష్ మీడియం సత్ఫలితాలనిస్తోందని, విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం చాలా సంతోషంగా ఉంద న్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుంటూ తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా విద్యార్థులు రాణించాలని పిలుపు నిచ్చారు. నాడు నేడు పనులతో పాఠశాలల రూపు రేఖలు మార్చిన ముఖ్యమంత్రి, అమ్మ ఒడి పథకంతో తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పొదలకూరు మండలంలో సుమారు రూ. 2.44 కోట్ల విలువైన 761 ట్యాబ్‌లను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందిస్తున్న ట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గం మొత్తం మీద రూ. 10 కోట్ల విలువైన 3130 ట్యాబ్ లను అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బైజుస్ కంటెంట్ తో రూపొందించిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. జగనన్న క్రీడా సంబరాల్లో విజేతలైన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా జగనన్న క్రీడా సంబరాల్లో విజేతలైన విద్యార్థులకు నగదు పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో మంత్రి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఎంపీడీవో నగేష్ కుమారి, తహశీల్దార్ ప్రసాద్, ఎంఈఓ సుధీర్ బాబు, హెచ్ఎంలు సనత్ కుమార్, పెర్సిస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ అభిమానులను అలరించిన ఖుషి సినిమా

విశాలాంధ్ర - కావలి : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఖుషి మూవీ రీ-రిలీజ్ సందర్భంగా శనివారం కావలి పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. స్థానిక మానస థియేటర్ లోని రెండవ స్క్రీన్ లో కావలి పట్టణ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఈ సినిమా షో వేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ కొత్త సినిమా విడుదల అయినప్పటి వాతావరణం ఈ సినిమా కు కనిపించింది. హాల్ దగ్గర అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి న్యూ ఇయర్ సెలబ్రేషన్ లాగా నిర్వహించారు. జనసేన నినాదాలతో హాలు మొత్తం మారుమ్రోగింది. ఈ కార్యక్రమం లో జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, రూరల్ అధ్యక్షుడు వెంకయ్య, అల్లూరు మండల అధ్యక్షుడు కార్తీక్ శర్మ, పెద్ద ఎత్తున జనసేన అభిమానులు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలి

వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాల న్నదే ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గం లోని సౌత్ మోపూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం 8వ తరగతి విద్యా ర్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా వైసీపీ పరిపాలనలో పాఠశా లలో కొత్త రూపు సంతరించు కుంటు న్నాయన్నారు. నాడు - నేడు ద్వారా వందలాది కోట్ల రూపాయలను పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ఖర్చు చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యారంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇచ్చి వివిధ పథకాల ద్వారా విద్యార్థులకు చేయూత అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ. చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, వైసీపీ మండల కన్వీనర్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, శ్రీ వేదగిరి నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అల్లాబక్ష, ఏ.ఎం.సీ. డైరెక్టర్ శేఖర్ సర్పంచ్ పోలయ్య, ఎంపీటీసీ రాపూర్ చెంచమ్మ , వైస్ సర్పంచ్ జానా మస్తానయ్య, విద్యా కమిటీ చైర్మన్ చల్లా నరసయ్య, శివయ్య పాల్గొన్నారు.

దర్గా పీఠాధిపతి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: నూతన సంవత్సరం లో ప్రజలు ప్రతి ఒక్కరు సంతోషంగా ఆయు రారోగ్యాలతో ఉండాలని, దర్గా పీఠాధిపతి ఎస్ జి ఎన్ హఫీజ్ పాషా కోరారు. హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ కృప కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయనతోపాటు దర్గా నాయబ్ సజ్జద ఉప పీఠాధిపతి జునేద్ పాషా, భక్తులకు ,ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కోవూరు పర్యటన విజయవంతం చేసినందుకు టీడీపీ నేతల అభినందనలు

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు పట్టణం లో 30న జరిగిన జాతీయ టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుకు ఘన స్వాగతం పలికడానికి వచ్చి రోడ్డు షో ను విజయవంతం చేసేందుకు శ్రమించిన ప్రతి ఒక్కరికీ కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాస్ లు రెడ్డి, ఆయన తనయుడు దినేష్ రెడ్లు, అభినందనలు తెలిపారు. కోవూరు టీడీపీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గం టీడీపీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కోవూరు రోడ్డు షో ను విఫలం చెయ్యడానికి వైసీపీ ఎన్ని కుట్రలు పన్ని నప్పటికీ, టీడీపీ అభిమానులు భారీ గా తరలి వచ్చి తమ అధినేత చంద్రబాబు ప్రసంగం విని, చప్పట్లు కొట్టడం పట్ల చాలా సంతోషం అని అన్నారు. నియోజకవర్గం లోని టీడీపీ అన్ని మండలం అధ్యక్షులు చొరవతో, దినేష్ రెడ్డి నాయకత్వం లో సభ ను సఫలీ కృతం చేశారన్నారు. అధికారం లోకి రాబోయేది టీడీపీ అని ధిమా వ్యక్తం చేశారు. పోలీస్ ద్వారా పసుపు దండును ఆపాలనే ప్రయత్నం అధికార పార్టీ వేసిన పథకం ను తిప్పికొట్టి, విజయవంతం చెయ్యడాన్ని, టీడీపీ కోవూరు ఇంచార్జి హర్షము వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమం లో టీడీపీ మండలం అధ్యక్షులు, ఇంతా మల్లా రెడ్డి, బీసీ నాయకులు, బాల రవి. మైనార్టీ టీడీపీ నాయకులు ఫైరోజ్, యువత అధ్యక్షులు బెల్లం కొండ విజయ్, పట్టణం అధ్యక్షులు, నాటకరాణి వెంకట్, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, కొల్లా సునీల్ రెడ్డి,యాకసిరి రమణమ్మ, హరి, పాల పర్తి శ్యాం, చైతన్య, వీరేంద్ర,కోటం రెడ్డి అమరేంద్ర రెడ్డి, బుచ్చి. ఇందుకూరు పేట, విడవలూరు టీడీపీ మండలం అధ్యక్షులు. యుద్ధన పూడి నాగరాజు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని బహిరంగ ప్రదేశాల్లో అతివేగం, మత్తు, మద్యం పార్టీలు, అర్ధ రాత్రి వరకు మీటింగులు, జల్సాలకు పాల్పడ కూడదని, న్యూ ఇయర్ డి.జే లతో న్యూసెన్స్ చేస్తూ ఒకవేళ అలా పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని వలేటివారిపాలెం ఎస్ఐ సుదర్శన్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులత ఓమాట్లాడుతూ తల్లి దండ్రులు న్యూ ఇయర్ సందర్భంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా స్థానిక ప్రజలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై, రోడ్ మీద బైక్ పై విన్యాసాలు చేసే వారిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి కోర్టు లో ప్రొడ్యూస్ చేస్తామని ఎస్ఐహెచ్చరించారు.

పెన్షన్ తొలగించి అర్హుల పొట్ట కొట్టొద్దు

- జనసేన యువ నాయకుడు సిద్దు

విశాలాంధ్ర - కావలి : వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు పింఛన్ల మీదే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, వారి పెన్షన్లు తొలగించి వారి పొట్టలు కొట్టొద్దని జనసేన యువ నాయకుడు సిద్దు హెచ్చరించారు. పింఛన్లు తొలగింపుకు నోటీసులివ్వడంపై కావలి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సిద్దు ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాల, దివ్యాంగుల పింఛన్లు తొలగింపును రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నూతన సంవత్సర గిఫ్ట్ గా అందిస్తున్నారని ఎద్దేవ చేశారు. జిల్లాలో 12 వేల మందికి పైగా లబ్ధిదారుల పింఛన్లు తొలగిం చేందుకు అధికారులు నోటీసులు ఇచ్చారన్నారు. నాలుగు సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పింఛను మూడు వేల రూపా యలు ఇస్తానని, ఇంటిలో ఎంతమంది విద్యార్థులు చదువు కుంటే అంతమందికి అమ్మవడి పథకంలో డబ్బులు ఇస్తామని మోస పూరిత మాటలతో వైఎస్. జగన్ మోహన్ రెడ్డి అధికారం దక్కించు కున్నట్లు తెలిపారు. తీరా అధికారంలోకిరాగానే ఇస్తున్న పింఛన్లకు కోత పెడుతూ పోతున్నాడని, అమ్మవడి ఏడా దికి ఏడాది తగ్గిస్తూ మోసం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులు, దివ్యాంగులు పింఛన్ల పైనే ఆధారపడి ఉన్నారని, అర్హులైన ఏ ఒక్కరి పింఛన్లు తొలగించినా జనసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జనసేన కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, విజయ్, కిషోర్, రమేష్, సాయి, విజయ్ కృష్ణ, ఫణీంద్ర నాయు డు, చక్రి, జన సైనికులు పాల్గొన్నారు.

మాలకొండ స్వామిని దర్శించుకున్న మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి కావలి పర్యటన దిగ్విజయం అయిన సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుశనివారం మాలకొండ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తల నీలాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మంచాల ప్రసాద్, తదితరులు ఉన్నారు.

మానవ మనుగడ కోసం మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - కావలి : మానవ మనుగడ కోసం మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించడానికి కృషి చేయాలని సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులైన డాక్టర్ పి. శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా కావలి పట్టణ పరిసర ప్రాంతమైన ముసునూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో శనివారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్, ఐసిడియస్ ఉద్యోగి సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొని మొక్కలు నాటారు.

చంద్రబాబుకు విశ్వసనీయత, విలువల్లేవు : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విశ్వస నీయత, కనీస విలువలులేని చంద్రబాబు నేడు విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన పబ్లిసిటీ స్టంట్ కారణంగా కందుకూరు లో ఎనిమిది మంది నిండు ప్రాణాలను కోల్పోయారని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు . నెల్లూరు వైసీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం అయిన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నెల్లూరు జిల్లాకు రావడం 8 మంది ప్రాణాలు కోల్పోవడం మినహా సాధించింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఏమి చేశాడో చెబుతారని అనుకున్నా..కానీ ఇందుకు భిన్నంగా సాగింది. అధికారంలో ఉన్నప్పుడు టీడిపి చేసిన తప్పిదాలు, పాపాలను మేము మోస్తున్నామని చంద్రబాబు హయాంలో చేసిన పాపాలను కడు గుతున్నామని, మ్యానిఫెస్టో ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చానని చంద్రబాబు ధైర్యంగా చెప్ప గలవా? అని ప్రశ్నించారు.

.నెల్లూరు బ్యారేజ్ లను ఎందుకు పూర్తి చేయలేదు?

జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే పూర్తయ్యాయి. నీరు-చెట్టు పేరుతో దోచుకు తిన్నావు. వ్యవసాయం గురించి చంద్రబాబుకు తెలిసింది ఒక్కటే.. ఊర్లో పండించిన శనగకాయలు దొంగిలించడమే చంద్రబాబుకు తెలుసు.. మానవ సంబంధాలు గురించి చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. టీడిపి హయాంలోధాన్యం కొనుగోళ్లలో గోల్ మాల్ జరిగిందని, అప్పట్లో మంత్రి,ఎంఎల్ఏలు మిల్లర్ల నుంచి ముడుపులు తీసుకున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు అంటున్నాడు. చంద్రబాబు హయాంలోనే కదా మిల్లర్ల వద్ద ముడుపులు తినింది వారే కదా? అని ప్రశ్నించారు. కోవూరు సభకు ప్రజలు రాలేదని హై వే లో చాలా సేపు ఆగారని, తాను ఆ దారిలో వస్తూ చూశానని జనం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆత్మస్తుతి, పరనిందలా చంద్రబాబు పర్యటన సాగిందన్నారు.

విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో శనివారం బద్దవోలు గ్రామంలో 8వ తరగతి విద్యార్థులకు, ఉచితంగా ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ ఉగు మూడి శశి కుమార్ రెడ్డి ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని లక్ష్యంతో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులకు ఏం కావాలో ముందుగా తెలుసుకొని ఆ మేరకు ఇబ్బందులు లేకుండా అన్ని సమకూరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని కొనియాడారు. తల్లిదండ్రుల ఆలోచనలను గౌరవిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతంగా రాణించి పాఠశాలకు, తల్లి దండ్రులకు, మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు ఏడుమలై రెడ్డి మృతికి సంతాపం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సీపీఐ ఉమ్మడి నెల్లూరు జిల్లా సమితి సభ్యులు , తడమండల మాజీ మండల కార్యదర్శి ఏడుమలై రెడ్డి శుక్రవారం మరణించారు. వారికి సీపీఐ నెల్లూరు జిల్లా సమితి నుంచి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ , వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నామని సీపీఐ జిల్లా నాయకులు తెలిపారు. ఏడు మలై రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. వారి మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని సీపీఐ నెల్లూరు జిల్లా సమితి కార్యదర్శి దామా అంకయ్య, కార్యవర్గ సభ్యులు అరిగెలనాగేంద్ర సాయి, సీపీఐ సీనియర్ నాయకులు వి రామరాజు, జిల్లా సమితి సభ్యులు నాగేంద్ర, ఆదినారాయణ వారి కుటుంబ సభ్యులకు ప్రగా సంతాపాన్ని తెలియజేస్తూ ఒక మంచి కామ్రేడ్‌ను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ బెల్లంకొండ పోలయ్య మృతి

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం లోని వీరంపల్లి మాజీ సర్పంచ్ బెల్లంకొండ పోలయ్య (70) ఆకస్మిక మృతి చెందారు. బ్రెయిన్ స్ట్రోక్ తో చని పోయినట్లు బంధువులు తెలిపారు. వీరంపల్లి పంచాయతీలో 2000 సంవత్సరం నుండి 2005 వరకు సర్పంచిగా పనిచేసి గ్రామంలో ముఖ్యమైన అభివృద్ధి పనులు చేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయనకు నలుగురు కుమార్తె లు ఉన్నారు. పోలయ్య మృతి పట్ల ఆ గ్రామ సర్పంచ్ దానరాసి సుధాకర్, ఎంపీటీసీ తాటిపర్తి రాగయ్య సంతాపం ప్రకటించారు. పోలయ్య మృతి పట్ల పలువు రు సంతాపం ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులకు ఆయన సుపరిచితుడు. ఈరోజు మధ్యాహ్నం అంత్యక్రియలు పూర్తి చేస్తామని బంధువులు తెలిపారు.

కోవూరు నియోజకవర్గ ప్రజలకు టీడీపీ నాయకుల నూతనసంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కోవూరు: ఆదివారంతో 2023నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కోవూరు నియోజకవర్గం ప్రజలకు కోవూరు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, ఆయన తనయుడు టీడీపీ కోవూరు ఇంచార్జి దినేష్ రెడ్డి శనివారం ముందు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోవూరులో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో మాట్లాడారు. ఆరోగ్యంతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

జనసేన జెండాని ఆవిష్కరించిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని బాలాజీనగర్ ప్రాంతంలో జనసేన జెండాను ఆ పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆవిష్కరించారు. స్థానిక నాయకులు అంచల సారథి ఆధ్వర్యంలో వందలాది మంది జనసేన శ్రేణుల నడుమ కొప్పరపు వారి సెంటర్ వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం 229వ రోజు పవనన్న ప్రజాబాట సాగింది. కేతంరెడ్డిని పూలమాలలు, శాలువాలతో పలువురు కార్యకర్తలు సత్కరిం చారు. దారి పొడవునా పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాటని అపూర్వంగా ఆదరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెల్పుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2022వ సంవత్సరం తమకి మరపురాని మనోధైర్యాన్ని ఇచ్చిందని, అదే స్ఫూర్తిని 2023లో కూడా కొనసాగిస్తామని అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న వేళ ఈ కొత్త ఏడాది తమకెంతో కీలకం అన్నారు. ప్రతిఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తామని, కష్టం వస్తే వారింట్లో ఓ కుటుంబ సభ్యుని వలే తోడుగా నిలుస్తానన్నారు. వైసీపీ పరిపాలనా వైఫల్యాలతో దగాపడ్డ ప్రజలు, మోస పోయిన ప్రజలు, పిచ్చి విధానాలకు విసుగెత్తిన ప్రజలు, ఇలా ప్రతి ఒక్కరు తమ భవిష్యత్తు ఆశా కిరణంగా పవన్ కళ్యాణ్‌ని భావిస్తున్నారని, ప్రజలందరి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో గెలుపు ఢంకా మోగిస్తామని, తాము గెలిచాక నెల్లూరు సిటీ నియోజకవర్గంలో నిజమైన అభివృద్ధి చూపిస్తానని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో.. అంచల సారథి, దేవరాజులు, కుక్క ప్రభాకర్, జీవన్, కార్తిక్, శ్రీకాంత్, జాఫర్, వరప్రసాద్, సాయి, వెంకటేశ్వరులు, సియోన్, రాము, అఖిల్, పవన్ వీర మహిళలు - శిరీష రెడ్డి, ఝాన్సి, కుసుమ,సృజన పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశిం చారు. హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా వెంకటే శ్వర పురంలోని జగనన్న కాలనీ లే అవుట్ ను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లే అవుట్ల నిర్మాణ పనుల్లో పూర్తి స్థాయిలో విధులు నిర్వహిస్తూ, అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ విభాగం అధికారులు, సచివాలయం కార్యదర్శులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించండి మహాప్రభో..!

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అదీ నెల్లూరు రూరల్ మండలం లోని 30 కిలోమీటర్ల రహదారి.. నెల్లూరు ములాపేట గేటు వద్ద నుంచీ తాటిపర్తి వరకు ఈ రోడ్డు విస్తరించి ఉంది. ఈ రహదారి అభివృద్ధికి నిధుల కేటాయింపును ప్రభుత్వం గాలికొదిలేసింది. 2021 లో వచ్చిన వరదలు, తుఫాన్ కారణంగా దాదాపు ఈ రోడ్డు 70 శాతం వరకూ పూర్తిగా దెబ్బతింది. అప్పటి నుంచి ప్రభుత్వం ఈ రోడ్డును నిర్మిస్తుందని ప్రజలు ఎదురు చూసి చూసి విసుగు చెందారు. ఇక లాభంలేదని ప్రభుత్వాన్ని నిందిస్తూ రాకపోకలు సాగిస్తున్నారు. భారీ వర్షాలు, వరదలు వచ్చిన ప్రతీ సంవత్సరం రాకపోకలు నిలిచి పోయి జన జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. ప్రభుత్వంలో పాలకులు ప్రేక్షకపాత్ర వహిస్తు న్నారు తప్ప సరిదిద్దే చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. దీంతో ప్రజల అవస్థలు నిత్య కృత్యమయ్యాయి. 2021లో వచ్చిన వరదలకు ములుమూడి దేవరపాలెం మధ్య రోడ్డు నామరు పాల్లేకుండా పోయింది. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా అనిపించ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ రోడ్డును జేసీబీతో తవ్వి వదిలేశారు. భారీ వర్షాల సమయంలో ములుమూడిని ఆనుకొని ఉన్న ఆ గ్రామ చెరువు కలుజును దాటి అడుగు పెట్టలేని స్థితిలో ప్రతీ సంవత్సరం తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అక్కడ ఒక బ్రిడ్జిని నిర్మించాలని ప్రజలు కోరుతూనేవున్నా అందుకు తగిన చర్యలు లేవు. 2021లో వచ్చిన

వరదలకు జొన్నవాడ ఆర్చీ సమీపంలో, దేవరపాలెం రహదారికి భారీ స్థాయిలో గండిపడి వాహన రాకపోకలు స్తంభించాయి. సాక్షాత్తూ ఈ రోడ్డును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా జిల్లా పర్యటనలో భాగంగా సందర్శించి త్వరితగతిన రోడ్డు నిర్మించమని ఆదేశిం చారు. ఇప్పటి వరకు అతీగతీ లేదు. ఆ కోవలోనే పొట్టేపాలెం వద్దవున్న కలుజు వద్ద కూడా ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఆ ప్రాంతంలో తాత్కా లికంగా స్థానిక నేతలు నిర్మించిన మట్టి కట్టపై ద్విచక్ర వహనదారులు రాకపోకలు సాగిస్తూ నరకం అనుభవిస్తున్నారు. కలుజులో ప్రయాణిం చలేక , మట్టికట్ట పై వెళుతూ జారిపడుతూలేస్తూ అవస్థలు పడుతు న్నారు. గతంలో ఈ కలుజులో అనేక వాహనాలు జారి ప్రవా హంలో పడి పోయిన సందర్భాలున్నాయి. అక్కడ ఒక బ్రిడ్జి నిర్మించమనీ ప్రజలు మూడేళ్లుగా కోరుతున్నా, ప్రజల మాటను పాలకులు పెడచెవిన పెట్టడంతో అనేక ప్రమాదాలు జరుగుతు న్నాయి. ఈ మార్గంలో దెబ్బతిన్న రోడ్లకు నిధులు కేటాయించ డంతో పాటు, ప్రజలు పడుతున్న అవస్థలను గమనించి పొట్టేపాలెం కలుజు వద్ద ఒక బ్రిడ్జిని నిర్మించి, ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు
పార్లమెంట్ జాయింట్ కమిటీకి బీద మస్తాన్ రావు నియామకం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లోక్‌సభలో జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు, 2022ను ప్రవేశపెట్టారు. 19 మంత్రిత్వ శాఖలు నిర్వహించే 42 చట్టాలలో చిన్న నేరాలను నేరరహితం చేయడం ద్వారా వ్యాపారాన్ని సులభంగా నిర్వహించడాన్ని ఈ బిల్లు ప్రోత్సహిస్తుందని ప్రభుత్వం తెలిపింది. పరిశ్రమ సంస్థలు, కీలక వాటాదారుల నుండి సిఫార్సులను స్వీకరించిన తర్వాత పరిశ్ర మ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి) ఈ బిల్లును తెచ్చింది. లోక్‌సభలో ప్రవేశపెట్టిన 108 పేజీల బిల్లు 19 మంత్రిత్వ శాఖలచే నిర్వహించ బడే 42 చట్టాలలో 183 నిబంధనలను సవరించాలని ప్రతిపాదించింది. ఇది ద్రవ్య జరిమానాలతో భర్తీ చేయడం ద్వారా పెద్ద సంఖ్యలో చిన్న నేరాలను నేరరహితం చేయాలని ప్రతిపాదిస్తుంది. లోక్‌సభలో ప్రవేశపెట్టిన జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు పార్లమెంట్ సంయుక్త కమిటీకి పంపబడింది. జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు, 2022 పై వేసిన జాయింట్ కమిటీకి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ను నామినేట్ చేశారు.

ప్రజలకు ఆత్మకూరు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు మేకపా టి విక్రమ్ రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభా కాంక్ష లను తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను పొందాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా గడపాలని ఆకాంక్షిం చారు. నిండు మనస్సుతో ఈ నూతన ఏడాదిలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మరోమారు కోరుకుంటూ నియోజక వర్గ ప్రజలకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ప్రజాప్రతి నిధులకు, మీడియా మిత్రులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మస్కట్ టీమ్ వారి ఆర్థిక సహాయంతో చాణిక్య పురిలో నివాసం ఉంటున్న షేక్ హబీబ్ లివర్ క్యాన్సర్ తో బాధపడుతు న్నారు. అతని మందుల ఖర్చుల నిమిత్తం ఈరోజు చాణిక్యపురిలో అతని నివాసం వద్ద పిఎంపి గౌరవ అధ్యక్షులు అనుమల జయప్రకాష్ చేతుల మీదుగా ఆయనకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ హబీబ్ గత ఐదు సంవత్సరాలుగా లివర్ క్యాన్సర్ తో బాధపడుతున్నారని ఆయనకు 10,13 సంవత్సరాల ఒక పాప, బాబు ఉన్నారని వారు చదవడానికి కూడా ఆ కుటుంబం ఆర్థిక స్థితి బాగాలేదని హబీబ్ కు మందుల ఖర్చుల నిమిత్తం దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పిఎంపి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, చైల్డ్ షప్పర్డ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నూర్జహాన్ బేగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీస్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుదుముల సుబ్బారావు, నవ్యాంధ్ర రచయితల సంఘం కోశాధికారి రాఘవేంద్ర శేఖర్ పాల్గొన్నారు.

వెంకయ్య స్వామి గుడిలో అన్నదానం

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు పట్టణం పరిధిలోని భగవాన్ వెంకయ్య స్వామి కి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మ కర్త పి. అనసూయమ్మ ఆధ్వర్యంలో అన్న దానం చేశారు. ప్రతి శనివారం విశేష పూజలతో పాటు తీర్థప్రసాద వినియోగాలు, అన్నదానం నిర్వహిస్తు న్నారు. పరిసర ప్రాంతం భక్తులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు ప్రసాద్ భాస్కర్, మహిళలు పాల్గొన్నారు, ఇటీవల ఆగస్టు నెలలలో వెంకయ్య స్వామి గుడి పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయిందని గుడి ధర్మ కర్త అనసూయమ్మ పేర్కొన్నారు.

కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలకు చోటిద్దాం

- ప్రజలకు నూతన సంవత్సరాది శుభాకాంక్షలు
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్దుల్ అజీజ్ 2023 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో కొత్త లక్ష్యాలకు చోటివ్వాలని, సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని, అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం అంటే కేవలం తేదీ మారటం కాదని మన ప్రగతిని సమీక్షించుకునే సమయమని, అనుకున్న లక్ష్యాల సాధనకు పునరంకితం కావడమని తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరి యాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని సూచించారు.

నా మనస్సంతా అక్కడే ఉంది.. కానీ నీ దగ్గరికి రాలేకపోయాను..

- కోటంరెడ్డికి ఫోన్ చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: 'నిన్ను నేరుగా కలవాలనుకున్నాను.. పరామర్శించాలనుకున్నా.. కానీ కొన్ని కార్యక్రమాలు ఉండటం వల్ల రాలేకపోయాను.. కానీ నా మనస్సంతా అక్కడే ఉంది.. నేను ఎప్పుడూ మీకు అండగా ఉంటాను.. ఆరోగ్యం నుంచి కోలుకున్నాక.. ప్రజల్లోకి వెళ్లండి..' అంటూ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డికి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి భరోసానిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సిటీ నియోజకవర్గంలో తన సతీమణి నిర్వహిస్తుందని కోటంరెడ్డి చెప్పగా.. మీరు చేసే కార్యక్ర మాలకు అండగా ఉంటానని..భవిష్యత్‌లో మరిన్ని మంచి కార్యక్రమాలు చెయ్యాలన్నారు. శనివారం ఉదయం కోటంరెడ్డికి చంద్రబాబునాయుడు నేరుగా ఫోన్ చేసి పరామర్శిం చారు. మూడు నియోజక వర్గాల్లో జరిగిన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని.. కార్యక్రమాల్లో పాల్గొనలేకపోవడం బాధగా ఉందని కోటంరెడ్డి చెప్పగా.. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుని.. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని.. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

8న జలదంకిలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు

విశాలాంధ్ర- జలదంకి: జనవరి 8వ తేదీ జలదంకిలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహించనున్నట్లు రాయల్ కాగబుజందర్ పంచకర్మ, యోగ ఫౌండేషన్ వారు తెలి పారు. వయస్సును ఆధారంగా చేసుకుని ఐదు గ్రూపులుగా పోటీలు నిర్వహించనున్నట్లు బాలురకు, బాలికలకు వేరువేరుగా, అలాగే స్త్రీ ,పురుషులకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. 8 సంవత్సరాల వయసు నుంచి 100 సంవత్సరాలు వరకు ఉన్న అందరూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చని ఫౌండేషన్ వారు తెలిపారు. 8 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాల వరకు ఒక గ్రూపు, 12 నుంచి 20 వరకు 2వ గ్రూపు, 20 నుంచి 40 వరకు 3వ గ్రూపు, 40 నుంచి 60 వరకు 4వ గ్రూపు, 60 సంవత్సరాలు పైన ఉన్నవారికి 5వ గ్రూపుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రతి గ్రూప్ నుంచి విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తా మన్నారు. జలదంకి లోని స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ పోటీలు నిర్వహి స్తా మని, పోటీల్లో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. 9962591080 ,9014388718 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర- ఉదయగిరి: తూర్పు రాయల సీమ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఉప్పలపాటి ప్రసాద్ గౌడ్ పేర్కొ న్నారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనాటి ప్రసాద్ రెడ్డి తరఫున ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలే పేర్నాటి విజయానికి దోహదపడు తాయన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలువురిని కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడాల్సి ఎద్దాని, ఉప సర్పంచ్ షేక్ ముత్తుజ హుస్సేన్, వార్డ్ మెంబర్ ఉప్పుటూరి శ్రీనివాసులు, వైసిపి నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

రంగవల్లుల విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండల కేంద్రంలోని రాగూ ర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందరూ పాల్గొ న్నారు. 80 మంది విద్యార్థులు రంగవల్లులను పాఠశాల ఆవరణలో తీర్చిదిద్దారు. ప్రతి విద్యార్థి తమ నైపుణ్యాన్ని చక్కగా భారతీయ సంస్కృతి సంప్రదాయాన్ని పుట్టి పడే విధంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. .అనంతరం ఐదుగురు జడ్జిల ద్వారా రిజల్ట్ అనౌన్స్ చేశా రు. మొదటి బహుమతి బి వర్షిక ,రెండవ బహుమతి ఓ శ్రీజ, మూడవ బహుమతి ఏ హర్షిత, కైవసం చేసుకున్నారు .అంతే కాకుండా 80 మంది విద్యార్థులలో 15 మంది ముస్లిం విద్యార్థులు పాల్గొని రంగవల్లులను వేశారు. వారిలో ఎస్.కె నౌషిన్ అనే విద్యార్థినికి ప్రత్యేక బహుమతి అందించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ రామకృష్ణ , మేనేజర్ శివకృష్ణ విచ్చేసి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ కే దొరస్వామి రెడ్డి , కరస్పాండెంట్ సిహెచ్ వి రమణ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ , విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర -మనుబోలు: ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ ఫలాల గురించి ప్రజల కు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే లా చూడవలసిన బాధ్యత కన్వీనర్ల పై వుందని మండల పరిషత్ అధ్యక్షు రాలు గుండాల వజ్రమ్మ తెలిపారు. శనివారం మనుబోలు లోని ఎంపీడీవో కార్యాలయంలో ఇటీ వల ప్రభుత్వం నియమించిన సచివాలయ కన్వీనర్లకు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తిక్కవరపు వెంకట రమణారెడ్డి, మనుబోలు గ్రామ ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నెట్ కాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, సర్పంచులు వెంకట రమణయ్య, శశి రెడ్డి పలు గ్రామాల సర్పంచులు కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.

రేబాల హైస్కూల్లో ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపా లెం: మండలంలోని సర్పం చ్ రేబాల. పిఆర్. జడ్పీపీ హైస్కూలులో శనివారం ఎనిమిదవ తరగతి విద్యార్థు లకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి భాగ్య లక్ష్మి, ఎంపీపీ శ్రీనివాసులు, హరి ప్రసాద్ రెడ్డి , విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, విద్యాకమిటీ కో ఆప్టెడ్ మెంబర్ మస్తానయ్య ఉపాధ్యా యు లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం పైడి హర్ష చెన్నై అపోలోకు తరలింపు

కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - కావలి:కావలి ఎమ్మె ల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వేధింపు లకు తాళలేక ఆత్మ హత్యా యత్నం చేసిన నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన పైడి హర్షను మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించారు. ఈ సంద ర్భంగా మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పరసా రత్నం, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి కురు గొండ్ల రామకృష్ణ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారితోపాటు రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, పమ్మిడి రవికుమార్ చౌదరి, మాలేపాటి నాగేశ్వరరావు, రాజా నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, అరవ కిషోర్ ఉన్నారు.

పింఛన్లు రద్దు విరమించుకోవాలి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: వివిధ కారణాలతో ఇప్పటివరకు వస్తున్న సామాజిక పింఛన్ల ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన వారందరికి పింఛన్లు ఇవ్వాలని సీపీఎం డిమాండ్ చేసింది. శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో పింఛన్లు రద్దు పై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పింఛన్దారులకు అర్హులని వారందరికీ పింఛన్లు మంజూరు చేసిందని ప్రస్తుతం ప్రభుత్వం 2750 రూపాయలు పింఛన్లు పెంచుతున్నట్టుగా ప్రకటిం చి ఆ భారాన్ని తగ్గించు కునేందుకు వివిధ కారణాలతో పింఛన్లను కోత కోయడం దుర్మార్గం అన్నారు. సంవత్సరంలో ఎప్పుడో ఒక నెలలో 300 యూనిట్లు విద్యుత్ వాడారని, గృహ నిర్మాణాలు 1000 చదరపు అడుగుల కన్నా ఎక్కువ ఉన్నాయని, లేని పొలం ఉన్నట్టుగా చూపిస్తూ కొద్ది మందికి, రూపాయి ఆదాయం లేని వారికి కూడా ఆదాయం పన్నులు కడుతున్నట్లు రకరకాల కారణాలు చూపించి పింఛన్లను తొలగించడాన్ని విరమించుకోవాలని లేని పక్షం లో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో నరసింహారావుకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గండవారపు శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తంబి రమణయ్య కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి గరికపాటి సురేష్, సిఐటియు మండల కార్యదర్శి మల్లికార్జున, నాయకులు ఖాదర్ బాషా, వెంకోజి , జానీ బాషా, బాలు కోటయ్య, కోటయ్య, ఆరి మాల్యాద్రి, ప్రభాకర్ పాల్గొన్నారు.

అగ్గిపెట్టె క్యాలెండర్

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం యాచవరం గ్రామానికి చెందిన ఆలూరు రాము అగ్గిపెట్టె క్యాలెండరును తయారు చేశారు. సంవత్స రంలో ప్రతి పండగలకు తమ దైన శైలిలో చిత్రకారుడు రాము బొమ్మ లను తయారు చేయడం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో 2023వ సంవత్స రానికి సంబంధించి అగ్గిపెట్టె అంత క్యాలెండర్ లో సిద్ధం చేసి తమ ప్రతిభను చాటు కున్నారు. ఆలూరు రాముకు కలలతో పాటు వినూత్న రీతిలో దేవుళ్ల బొమ్మలను సిద్ధం చేస్తుంటారు. ఆయన కళలకు మండల వ్యాప్తంగా ఓ ప్రత్యేకత ఉంది. కళలకు ప్రాధాన్యత ఇచ్చే ఆలూరు రామును అందరం ప్రోత్సహిద్దాం.

అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధి లోని లింగనేని పల్లి గ్రామానికి చెందిన మద్దిశెట్టి వెంకటే శ్వ ర్లు అరెస్టు చేసినట్లు ప్రొఫెషన్ ఎస్సై రవీంద్ర బాబు తెలిపారు. ఆయన కథనం మేరకు శనివారం మర్రిపా డు మండలం కృష్ణాపురం బ్రాందీ షాపు నుంచి 9 ఫుల్ మద్యం వాటిలను తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. అత్యధిక మద్యం కలిగి ఉండటంతో అతని బైక్‌ను సీజ్ చేయడంతో పాటు తోపాటు అతనికి మద్యం విక్రయించిన షాప్ సేల్స్ మెన్ మంచాల వెంకటాద్రిని అరెస్ట్ చేశామన్నారు.

భవన నిర్మాణాల అనుమతుల్లో సమస్యలు పరిష్కరించాలి

కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఆర్కిటెక్ట్స్ అండ్ఎల్ బి ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల వినతి

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): భవన నిర్మాణాల అనుమతిస్తూ ప్లాన్లు మంజూరు చేయడంలో పలు సమస్యలు ఉన్నాయని కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఆర్కిటెక్స్ అండ్ ఎల్ బి ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. నెల్లూరులోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఆ అసోసియేషన్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు విటపు లలితారాం మాట్లాడుతూ నిర్మాణ అనుమతులకు సంబంధించి గతంలో 30 అడుగుల వెడల్పు కన్నా తక్కువ ఉన్న రోడ్లు లేదా వీధుల్లో 30 అడుగుల లోపల వెడల్పు ఉన్న కూడా భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి ఉన్నారని తెలిపారు. ఆ నిర్మాణ అనుమతులు పొంది ఉన్న నిర్మాణదారులు వాటిపై అంతస్తుల నిర్మాణం విషయంలో దరఖాస్తు చేసుకొంటే ఈనాటి నిబంధన ప్రకారము 30 అడుగులు రోడ్డు వెడల్పు లేని పక్షంలో అందుకు అవసరమైన స్థలమును కార్పొరేషన్ వారికి రిజిస్టర్ చేయవలసిందిగా అనుమతులను షార్ట్ ఫాల్లో పెడుతున్నారని తెలిపారు. గతంలో 30 అడుగుల వెడల్పు లోపల రోడ్లపై అనుమతినివ్వగా నేడు అదే రోడ్డులో వైడనింగ్ అడగడం భావ్యం కాదన్నారు. దీనివలన భవన నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యని పరిష్కరించాలని కోరారు. నిర్మాణ అనుమతుల కోసం ఎల్టిపిలు సరైన సమాచారం అందించక తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వానికి కట్టవలసిన ఫీజులు చెల్లించడంలో పొరపాటు చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తమన్నారు. సమస్యలు ఉన్న ప్లాన్ల విషయంలో అసోసియేషన్ లోని ఎల్టిపిలందరూ ముందుగానే నగరప్రణాళిక అధికారులను సంప్రదించి తగు సూచనలు సలహాలు తీసుకొని అనుమతి కొరకు అప్లోడ్ చేయాలి అని సూచించారు. ఇకనుంచి ప్రతి నెలలో ఒకరోజు నగర మరియు నుడా ప్రణాళిక అధికారులతో ఎల్టిపీలకు సమావేశం ఏర్పాటు చేస్తామని ఆ సమయంలో ఎల్టిపీలకు అప్లోడ్ లో కానీ ఏమైనా సూచనలు సలహాలు ప్రణాళిక అధికారుల

నుంచి తెలుసుకుంటామని తెలిపారు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నెల్లూరు నగర సమగ్ర ప్రణాళిక చిత్రపటం అంటే మాస్టర్ ప్లాన్ తయారు చేస్తారు. మాస్టర్ ప్లాన్ యొక్క ఉద్దేశం వచ్చే పది పన్నెండు సంవత్సరాల్లో నెల్లూరు నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూపొందించడం. ఆ విధంగా రూపకల్పన చేసే ప్రణాళిక చిత్రపటం లో నెల్లూరు ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి వారి సూచనలు సలహాలను తీసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో నెల్లూరు మాస్టర్ ప్లాన్ ను ప్రదర్శనకు ఉంచాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ అనుమతులు అనుమతులు 2016 నుంచి ఏపీ డి పి ఎం ఎస్ సాఫ్ట్వేర్ సహాయంతో మంజూరు చేస్తున్నారని, అయితే ఆ సాఫ్ట్వేర్ లో ఇబ్బందులు ఉన్నాయని, సాఫ్ట్వేర్ అప్డేట్ చేయాలని కోరారు. ముఖ్యంగా సర్వే నెంబర్లు మాత్రమే ఎన్నుకునే విధంగా సాఫ్ట్వేరును అప్డేట్ చేయాలని కోరారు. నిర్మాణాలు జరిగే ప్రాంతాల్లో వార్డుల విషయంలో పలు తికమకలు ఉన్నాయని, ఆ ఇబ్బందులు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానంతరం అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమం లో కే శ్రీనివాసరావు, రామరాజు, మదన్మోహన్, గిరీష్, విజయ ప్రసాద్ పాల్గొన్నారు.

మైనారిటీ స్కాలర్‌షిప్ కోసం 2న ర్యాలీని జయప్రదం చేయండి

- ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మైనారిటీ, ప్రజా సంఘాలను కలుపుకొని జనవరి 2వ తేదీ ఉదయం 10 గంటలకు గాంధీ బొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు జరగనున్న ర్యాలీని జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ కోరారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మైనారిటీలకు విద్యను దూరం చేయాలని ఉద్దేశంతో విద్యార్థులకు వస్తున్న స్కాలర్‌షిప్‌ను, ఫెలోషిప్‌లను ఆపివేయడం దుర్మార్గమన్నారు. గత 20 రోజుల ముందు మైనారిటీ శాఖ మంత్రి స్మృతి ఇరానీ పార్లమెంటులో ఈ స్కాలర్‌షిప్‌కు పైన రాబోవు అని చెప్పడం మైనారిటీలను విద్యకు దూరం చేయడమే అన్నారు. అందువల్ల రాబోయే రోజుల్లో మన హక్కుల్లో భాగమైన స్కాలర్‌షిప్‌ను కాపాడుకోవడం కోసం 2వ తేదీ జరగనున్న ర్యాలీ లో మైనారిటీలందరూ పాల్గొని జయప్రదం

చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులను హిజాబ్ పేరుతో కొన్ని నెలలపాటు అభద్రతా భావానికి గురిచేసి కాలేజీలకు పోకుండా చేశారని, ఇప్పుడు స్కాలర్‌షిప్‌ను తీసివేసి వారికి విద్యను దూరం చేయాలనుకోవడం మంచిది కాదన్నారు. కచ్చితంగా మైనారిటీలందరికీ స్కాలర్‌షిప్‌ను ఇవ్వాలని అందుకోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామన్నారు. జనవరి 2వ తేదీ జరగనున్న ర్యాలీలో విద్యార్థులు అందరూ పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీ హర్ష, ఆవాజ్ నగర్ కార్యదర్శి షేక్ రియాజ్, సీనియర్ నాయకులు షేక్ రియాజ్, నగర నాయకులు షేక్ సమీవుల్లా, డివైఎఫ్ఐ నగర నాయకులు జగదీష్ పాల్గొన్నారు.